
వంగూరు : తిప్పారెడ్డిపల్లిలో శ్రీశైలం ప్రధాన రహదారిపై మొక్కలు నాటుతున్న సర్పంచ్, కూలీలు


కల్వకుర్తి రూరల్ : మార్చాలలో ర్యాలీ నిర్వహిస్తున్న ఎంపీపీ మనోహర, గ్రామస్తులు


వెల్దండ : ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మొక్కలు నాటి నీరుపోస్తున్న సర్పంచ్ , బీఆర్ఎస్ అధ్యక్షుడు భూపతిరెడ్డి, అధికారులు

# పండుగలా హరితోత్సవం

- ఊరూరా ఉత్సాహంగా నాటిన మొక్కలు
- బతుకమ్మలతో మహిళల ఊరేగింపు
- పాఠశాలల్లో రంగవల్లులు, మానవహారం, ర్యాలీలు
- భాగస్వాములైన అధికారులు, ప్రజాప్రతినిధులు

జిల్లావ్యాప్తంగా తెలంగాణ హరితోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా సోమవారం నిర్వహించిన హరితోత్సవం ఊరూరా ఉత్సాహంగా సాగింది. మహిళలు బతుకమ్మలతో ఊరేగింపు నిర్వహించారు. పాఠశాలల్లో రంగవల్లులు, దశాబ్ది ఉత్సవాలను సూచిస్తూ పది ఆకారంలో కూర్చున్న విద్యార్థులు, మానవహారం, ర్యాలీలు నిర్వహించారు. పలు ప్రాంతాల్లో పెద్దఎత్తున మొక్కలు నాటారు. అధికారులు, ప్రజాప్రతినిధులు, ప్రజలు కదలివచ్చిన భాగస్వాములయ్యారు. పలువురు మాట్లాడుతూ మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ప్రభుత్వం చేపట్టిన హరితహారం కార్యక్రమంతో గ్రామాలు పచ్చదనంతో ప్రజలకు ఆహ్లాదాన్ని పంచుతున్నాయన్నారు.

- నమస్తే తెలంగాణ నెట్‌వర్క్, జూన్ 19


చారకొండ : మొక్క నాటుతున్న ఎంపీడీవో జయసుధ


బిజినేపల్లి : పాలెం వద్ద మొక్కలు నాటి నీళ్లు పోస్తున్న సర్పంచ్


కందనూలు : గుడిపల్లిలో ర్యాలీ నిర్వహిస్తున్న ప్రజాప్రతినిధులు


తిమ్మాజిపేట : మొక్కలు నాటుతున్న ఎంపీపీ రవీంద్రనాథ్‌రెడ్డి, సర్పంచ్


వెల్దండ : పోలీస్ స్టేషన్‌లో మొక్కలు నాటుతున్న సీఐ రామకృష్ణ


నాగర్‌కర్నూల్ టౌన్ : మొక్కలు నాటి నీళ్లు పోస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్, కమిషనర్, అధికారులు


తెలకపల్లి : మొక్కలు నాటుతున్న అధికారులు, ప్రజాప్రతినిధులు

# సమిష్టి కృషితోనే లాభాలు

- సంపద వనాలతో గొప్పగా హరితహారం
- కలెక్టర్ ఉదయ్‌కుమార్

కందనూలు, జూన్ 19 : సమిష్టి కృషితోనే 9 ఏండ్లుగా హరితహారం ముందుకు సాగుతున్నదని, మొక్కల పెంచడం ప్రతిఒక్కరి బాధ్యత అని కలెక్టర్ ఉదయ్‌కుమార్ అన్నారు. మండలంలోని కుమ్మెరలో తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా హరితోత్సవ కార్యక్రమం సోమవారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి కలెక్టర్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ మొక్కలు రోడ్డుకు ఇరువైపులా నాటుకోవడం మన అదృష్టమన్నారు. మొక్కలు చెట్లుగా మారి మనకు నీడ, స్వచ్ఛమైన గాలిని అందిస్తున్నాయన్నారు. జిల్లాలో 30 నుంచి 40శాతం అడవులు ఉన్నాయని, ఇది చాలా గొప్ప విషయమన్నారు. ఒక్కరోజే 3 ఎకరాల్లో వెయ్యి మొక్కలు నాటడం గొప్ప విశేషమన్నారు. ఎఫ్‌డీవో విశాల్ మాట్లాడుతూ హరితహారంలో 7 కోట్ల మొక్కలను జిల్లావ్యాప్తంగా నాటడం జరిగిందన్నారు. 7.7శాతం అటవీ సంపద జిల్లాలో పెరిగిందన్నారు.


మొక్కలు నాటుతున్న కలెక్టర్ ఉదయ్‌కుమార్

### 38 ఎకరాల్లో సంపద వనాలు..

కుమ్మెరలో అంజనీ రిజర్వాయర్ పక్కన కేటాయించిన స్థలంలో 38 ఎకరాల స్థలాన్ని సంపద వనాల కోసం కేటాయించామని, వనాలలో పండ్ల మొక్కలు పెంచనున్నట్లు తెలిపారు. కార్యక్రమాన్ని సుందరంగా ఏర్పాటు చేసిన అటవీ శాఖ, సర్పంచ్, ఎంపీడీవోలకు కృతజ్ఞతలు తెలిపారు. 15 నుంచి 20 రోజుల్లో 38 ఎకరాల్లో మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టాలన్నారు. సంపద వనాలను ప్రారంభించి కలెక్టర్ మొక్కలు నాటారు. కార్యక్రమంలో జిల్లా అటవీ, పంచాయతీరాజ్, డీఆర్డీవో, ఏవో, ఎంపీడీవో అధికారులు, సర్పంచ్ శ్రీదేవి, మహిళా సంఘాల సభ్యులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# నాగిళ్ల వరకు సాగు నీరందించాలి

- ఇంజనీరింగ్ అధికారులతో సమీక్ష నిర్వహించిన ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్


కేఎల్ఐ 29వ ప్యాకేజీ కాల్వలపై ఇంజనీరింగ్ అధికారులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్

కల్వకుర్తి, జూన్ 19 : జూలై నెలాఖరు నాటికి మాడ్గుల మండలం నాగిళ్ల వరకు కేఎల్ఐ సాగు నీరు అందించే విధంగా కార్యాచరణ రూపొందించుకొని ముందుకు సాగాలని ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ ఆదేశించారు. పట్టణంలోని క్యాంపు కార్యాలయంలో కేఎల్ఐ ఇంజనీరింగ్ అధికారులు, కాంట్రాక్టర్లతో కేఎల్ఐ 29వ ప్యాకేజీలో భాగమైన డీ-55, డీ-61, డీ 64, డీ-82 డిస్ట్రిబ్యూటర్ కాల్వల ప్రగతిపై సోమవారం సమీక్ష నిర్వహించారు. డిస్ట్రిబ్యూటర్ కాల్వలను పూర్తి చేసి సాగునీరు ఇచ్చే విధంగా పనులు వేగవంతంగా చేయాలని అధికారులకు సూచించారు. కాల్వకు సంబంధించి రైతులకు భూ నష్ట పరిహారం రూ.40 కోట్లు మంజూరైందని ఎమ్మెల్యే చెప్పారు. 29వ ప్యాకేజీ టెయిల్ ఎండ్ మండలంలోని జంగారెడ్డిపల్లి నుంచి డీ-82 ప్రధాన కాల్వ ప్రారంభమైందని, ఈ కాల్వ మాడ్గుల మండలం నాగిళ్ల వరకు 60 కిలోమీటర్ల వరకు ఉందని ఎమ్మెల్యే చెప్పారు. డీ-82 కాల్వ 34 కిలోమీటర్ వరకు సాగునీరు అందుతున్నదని, మిగతా 60 కిలో మీటర్ వరకు ఈ వానాకాలం ప్రారంభం నాటికి ఎట్టి పరిస్థితుల్లో సాగు నీరు ఇవ్వాలని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. కాల్వ పనులు చేపడుతున్న మధుకాన్ కంపెనీకి పెండింగ్ నిధులు రూ.29కోట్ల 35లక్షలు ప్రభుత్వం చెల్లించిన విషయాన్ని ఎమ్మెల్యే గుర్తు చేశారు. పనుల్లో ఎలాంటి జాప్యం చేయవద్దని కాంట్రాక్టర్లకు సూచించారు. నిర్ణీత కాలంలో పనులు పూర్తి చేయకుంటే ఇబ్బందులు తప్పవని ఎమ్మెల్యే హెచ్చరించారు. కార్యక్రమంలో కేఎల్ఐ ఈఈ శ్రీకాంత్, మధుకాన్ కంపెనీ డీజీఎం కిషోర్, జెడ్పీటీసీ విజితారెడ్డి పాల్గొన్నారు.